2. ప్రవిమల రక్తము కలువరి సిలువలో కలునకు నిచ్చితివి
ప్రేమకృప మహదైశ్వర్యములతో పాపము తుడిచితివి
నా పాపము తుడిచితివి ॥పా॥

3. పాపము శాపము నరకపు వేదన మరి తొలగించితివి
అపరాధములచే చచ్చిన నన్ను ధర బ్రతికించితివి
నన్ను బ్రతికించితివి ॥పా॥

4. దేవుని రాజ్యపు వారసుడనుగా క్రీస్తులో చేసితివి
చీకటి రాజ్యపు శక్తుల నుండి నను విడిపించితివి
చెరవిడిపించితివి

5. ముద్రించితివి శుద్ధాత్మతో నను భద్రము చేసితివి -
సత్యస్వరూపి నిత్యనివాసి సొత్తుగా చేసితివి
నీ సొత్తుగా చేసితివి ॥పా॥

6. అన్యుడనై నిన్ను ఎరుగక యున్నను ధన్యుని చేసితివి
ప్రియ పట్టణ పౌరుల సేవింపను వరముల నొసగితివి
కృప వరముల నొసగితివి ॥పా॥

# 673

ప॥ ప్రజలమే వేగమె రారె - నిజదైవమును కనుగొనరె ॥
అ॥ప॥ ప్రతివాడు మోక్షము జేర - ప్రభు యేసు వార్తను వినరె ॥

1. పాపాత్ములనబడు వారి - భారంబు దీయనుగోరి
ప్రభుయేసు జూపినదారి - పరమందు సుఖమిదుదారి ॥ప్రజ॥

2. ఏ జాతివారలనైనన్ - యే దేశవాసులనైనన్
యేమైన బేధము లేక - యేసయ్య బ్రోచునువేగ ॥ప్రజ॥

3. పాపాత్ములే తన సుతులు - ప్రభు యేసునికి స్నేహితులు
నీ పాపమెల్లను బోయెన్ - నీకింక మోక్షము కలుగున్ ॥ప్రజ॥

4. ప్రయాసపడి భారమును - మోసెడు ఓ ప్రజలారా
ప్రభుయేసుక్రీస్తే మీకు - విశ్రాంతి నిచ్చునురండి ॥ప్రజ॥

5. యేసయ్యాగాకను వేరే - యెవరైన లేరిక రారే
దోషంబులలెల్లను బాపి - ఆశీర్వదించునుగాచి ॥ప్రజ॥



# 674

ప॥ ప్రభు ప్రేమ తొలికేక - హృదయంలో ప్రతిధ్వనియించే
పాపక్షమా యేసునిలో - శరణు నొసంగుచు కనిపించే

1. పాపవికారము పొడసూప - జీవితవిలువలు మరుగాయె
ఫలితముగా లోకములో - బ్రతుకుటయే నాగతియాయె
పలువురిలో కనబడలేకా - దాహముతో నేనొంటరిగా
బావికని పయనింప - నాదుని దర్శనమెదురాయే
పావనుడు దాహముతో - జలమును ఇమ్మని ననుగోరె ॥ప్ర॥

2. జాతిని చూడని నేత్రముతో -పాపము శోకని హృదయముతో
జాలిని చాటించుచునే - తాకెను నామది వేదనతో
జాప్యము చేయక తెమ్మనియే - దాచుకొనిన నాపాపమును
జడియచునే తెలిపితిని -ప్రభు వెరిగిన నా నిజస్థితిని
జయమొందె నాతనువూ - సరిగ నుడితవని ప్రభు తెలుపా

3. దేహమునే నాసర్వముగా - భావించుచు మది పూజింపా
దినదినము జీవితమూ - చావుగ మారిన కాలములో
దేవునిగా నా బంధువుగా - మరణప్రవాహము ఛేధించి
దరిజేర్చి దీవించి - నూతన జన్మ ప్రసాదించే
దయ్యాల కుహరమును - స్తుతి మందిరముగ రూపించే ॥ప్ర॥

4. పాపము దాగును నాబావి -లోతును చూచినదెవరు
పోరాటవాటికయౌ - నా బ్రతుకును ఎరిగినవారెవరు
పాపికిని పాపమునకునూ - భేదము చూపిన వారెవరూ
పాపిని కాపాడుటకు - సిలువను మోసిన వారెవరూ
ప్రకటించె దైవకృప - తెరచెను జీవన జలనిధులు ॥ప్ర॥

5. ఘటముతో వెడలితి నొంటరిగా - పితరుల త్రానజనములకై
కనబడెను బావికడ - రక్షణయూటల ప్రభుయేసు
కుండను వీడి పరుగిడితి బావిని చేకొని హృదయములో
ఘనమైన శుభవార్త - ఆతృతతో ప్రజలకు తెలుసా
గ్రామప్రజా కనుగొనిరి - విశ్వవిమోచకుడగు యేసున్ ॥ప్ర॥